# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## పల్లెలు ఎరుగని..

# పల్లె వెలుగులు..!

- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు..
- ఇబ్బందుల్లో ప్రయాణీకులు...
- అన్ని ఉన్నా అలసత్వమెందుకు..



**వంగూరు, జూన్ 23, ప్రభాతవార్త:** రవాణా సౌకర్యం కల్పించి మారు మూల గ్రామాలను సైతం బలోపేతం చేయడానికి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారులను కోట్ల రూ॥ల ను వెచ్చించి నిర్మించినప్పటికి నిర్మించి న రహదారులపై పల్లె వెలుగు నడవక పోవడంతో రహదారి వెక్కిరిస్తోంది. బస్సులు నడిస్తేనే ఒక ప్రాంతం నుంచి మరోక ప్రాంతానికి వెళ్లేందుకు వీలుగా ఉంటుందని, ఆయా గ్రామాలకు ఉన్న లింక్ రోడ్లను సైతం బీటీ రోడ్లుగా మార్చి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని, సభలు, సమావేశాల్లో ప్రసంగాలు చేస్తున్న నాయకులకు, ప్రజా ప్రతినిధులకు గ్రామాల్లోకి బస్సులు రావడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కరోనా కాలంలో ప్రజలు ఇంటి నుంచి బయటకు వెళ్లకపోవడంతో లాక్‌డౌన్ సమయంలో రాకపోకలను బంద్ చేయడానికి ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను డిపోలకే పరిమితం చేసింది. లాక్‌డౌన్ తీసేసిన కూడా నేటి వరకు బస్సులు పల్లెల వైపు వెళ్లకపోవడంతో గ్రామాల్లో ఉన్న ప్రజలు వ్యాపార నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మా గ్రామానికి బస్సులు నడిపించాలని పలుమార్లు కల్వకుర్తి, అచ్చంపేట డిపో మేనేజర్లకు వంగూరు, డిండిచింతపల్లితో పాటు మరికొన్ని గ్రామాల ప్రజలు వినతులు అందించిన ఫలితం లేకుండాపోయింది. వంగూరు మండలంలో 27 గ్రామ పంచాయతీలు ఉన్నప్పటికి సుమారు ఒక్కొ గ్రామ పంచాయతీకి పదుల కిలో మీటర్ల దూరం ఉండటంతో ప్రభుత్వ కార్యాలయాల్లో తమ సమస్యలను, పనులను నిర్వహించుకునేందుకు మండల కేంద్రానికి రావాలంటే నరకయాతన అనుభవించక తప్పదు. గతంలో రంగాపూర్, జాజాల, పోతారెడ్డిపల్లి మీదుగా వంగూరు మండల కేంద్రానికి ఉన్న దండు బాటను ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కృషితో బీటీ రోడ్డుగా మార్చారు కానీ ఆ రహదారిపై నేటికి కూడా ఒక పల్లె వెలుగు బస్సు నడవకపోవడం శోచనీయంగా మారింది. వంగూరు నుంచి సర్వారెడ్డిపల్లి, వంగూరు నుంచి డిండి చింతపల్లి, వంగూరు నుంచి ఉప్పల్‌పహడ్, నిజాంబాద్ మీదుగా డిండికి వెళ్లడానికి బీటీ రోడ్లు ఉన్నప్పటికి పల్లె వెలుగు బస్సు పల్లెల్లో కనిపించడమే కష్టంగా మారింది. కరోనా సమయం కంటే ముందు కల్వకుర్తి డిపోకు చెందిన ఒక బస్సు వంగూరు, ఉప్పల్‌పహడ్, ఉమ్మాపూర్, గాజర గ్రామాల మీదుగా డిండికి వెళ్లి తిరిగి అదే గ్రామాల మీదుగా 3 ట్రిప్పులు ప్రజలను తమ గమ్యాలకు చేరవేసిది. కానీ కరోనా సమయంలో బంద్ అయిన బస్సు నేటికి మళ్లీ ప్రారంభించకపోవడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వంగూరు మండల కేంద్రంలో గ్రామ స్థాయి నుంచి –మిగతా4లో..

## నేడు మల్లన్న సన్నిధికి ఉప ముఖ్యమంత్రి భట్టి..



**అచ్చంపేట, జూన్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సోమవారం కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం మల్లిఖార్జున స్వామిని దర్శించుకోవ డానికి రోడ్డు మార్గ్ం ద్వారా హైదరాబాద్ నుంచి ఉదయం 7 గంటలకు బయలుదేరి నల్లమల్లలో పర్యటిస్తూ వివిధ స్థాయిల నాయకులను కలువనున్నారు. 11 గంటలకు శ్రీశైలం చేరుకొని మల్లన్న స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. తిరుగు ప్రయాణంలో 12.45 గంటలకు శ్రీశైలం లెఫ్ట్‌బ్యాక్ సొరంగ విద్యుత్ పవర్‌హౌస్ కేంద్రాన్ని పరిశీలించనున్నారు. సుమారు 2 గంటల పాటు అధికారులతో సమావేశాన్ని నిర్వహించి సూచనలు, సలహాలు అందించనున్నారు. విద్యుత్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి 5 గంటలకు పవర్‌హౌస్ నుంచి బయలుదేరి రాత్రి 8 గంటలకు హైదరాబాద్‌కు చేరుకోనున్నట్లు సమాచారం.



# బతికేదెట్లా..

## ఏం కొనేటట్లు లేదు..ఏం తినేటట్లు లేదు..



| వస్తువు | ధర(రూ.) |
|---|---|
| బియ్యం | 45-65కిలో |
| చింతపండు | 120-140 |
| పెసరిపప్పు | 110-140 |
| వంటనూనె | 110-120 |
| పసుపు | 220-280 |
| జీలకర్ర | 350-400 |
| ఆవాలు | 80-110 |
| కందిపప్పు | 160-180 |
| గ్యాస్ సిలిండర్ | 950 |

- కొండెక్కిన టమాట..
- రూ.100దాటిన కూరగాయలు
- నిత్యావసర సరుకుల ధరలు పైపైకి..
- పెట్రోల్,డీజిల్ భారీగా పెరుగుదల
- పదేండ్లలో రెట్టింపైన ధరలు
- పెరిగిన ఖర్చులతో సామాన్యుడి విలవిల





| కూరగాయలు కిలో (రూ.) | |
|---|---|
| టమాట | 100 |
| మిరపకాయలు | 120 |
| దొండకాయలు | 80 |
| కాకరకాయలు | 120 |
| బెండకాయలు | 80 |

**సగటు సామాన్యుడిని కలవరపెడుతున్నది వేధిస్తున్నది ధరల పెరుగుదల. పూట గడవని సామాన్యుడికి పెరిగిన ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. కందిపప్పడు, వంట నూనె, నిత్యావసరాలు సగానికి పైగా ధరలు పెరిగాయి. నిత్యం తినే టమాట సైతం రూ.100కు కిలో అయ్యిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వంటింటి సరుకుల నుంచి స్కూల్ ఫీజుల దాకా పెరిగిన ఖర్చులతో విలవిల్లాడుతున్నాడు. పదేండ్లలో దాదాపు నిత్యావసర సరుకులు ధరలు రెట్టింపు కావడంతో సామాన్యులకు అల్లాడుతున్నారు. పెరిగిన ఖర్చులు, ధరలకు అనుగుణంగా జీతాలు పెరగకపోవడంతో జీతం ఇంటి ఖర్చులకు తప్ప ఇతర అవసరాలకు మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల ధరలు సైతం రూ.100 దాటడంతో ఏం కొనాలో ఏం తినాలో అర్థం కాక అయోమయంలో పడ్డారు.**

**- మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 23, ప్రభాతవార్త**

సామాన్య మధ్య తరగతి కుటుంబాలు తమ మొత్తం వ్యయంలో 60నుంచి 80శాతం వరకు ఆహారం, ఇంధనం,ఆరోగ్యం, విద్యపై వెచ్చిస్తుంటారు. ముఖ్యంగా పెట్రోల్ డిజీల్ ధరలు అధికంగా పెరుగుతుండడంతో మిగతా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి ప్రధాన కారణంగా వ్యాపారులు చెబుతున్నారు. గత పదేండ్లలో పెరిగిన ఖర్చులకు అనుగుణంగా జీతాలు పెరగకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జీతాలు పెరగకపోయినా ఖర్చులు మాత్రం రెట్టింపు కావడంతో కుటుంబ పోషణ భారమైంది. వంట సిలిండర్‌తోపాటు ఉప్పులు, పప్పుల ధరలు, విద్యార్థుల ఫీజులతో కుటుంబ పోషణ కరువై బతుకు భారమై అత్యంత ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని ఈడ్చుకొస్తున్న పరిస్థితి నెలకొన్నది. ఇటీవల వెలువడిన ఆర్థిక గణన లెక్కల ప్రకారం అధిక ఖర్చుల్లో తెలంగాణ దేశంలోనే 5వ స్థానంలో ఉన్నది. టాప్ 5 రాష్ట్రాల్లో వరుసగా సిక్కిం,అరుణాచల్ ప్రదేశ్,గోవా, ఢిల్లీ తర్వాత స్థానంలో తెలంగాణ ఉన్నది.

### నియంత్రణపై ఆచరణ ఏది..

నిత్యావసర సరుకుల ధరలు ఎక్కువగా ఉండడంతో మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ధరల పర్యవేక్షణ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పవచ్చు, కూరగాయల ధరలు ప్రతీది రూ.60నుంచి 80 వరకు ఉన్నాయి. అయితే వ్యాపారుల కృత్రిమ కొరత సృష్టించి సరుకులు అమ్మి సొమ్ము చేసుకునే అవకాశం ఉన్నందునా అధికార యంత్రాంగం అందుకు తగ్గట్లు చర్యలు తీసుకోవాల్సి ఉన్నది. అయితే జిల్లాలో ధరల పర్యవేక్షణ కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తుంటారు. వివిధ శాఖలకు సంబంధించి అధికారులు 16మంది వరకు సభ్యులుంటారు.అధికార యంత్రంగం కట్టుదిట్టమైన చర్యలతో పాటు ఆయా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నడుం బిగిస్తే తప్పా నిత్యావసర సరుకుల ధరలు అందుబాటులోకి రావని నిపుణులు చెబుతున్నారు.

### ధరల పెరగుదల ఎందుకు..

నిత్యావసర ధరలు పైపైకి వెళ్తున్నాయి. ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణపై దృష్టి సారించడకపోవడమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే ఇదే అదనుగా భావించిన వ్యాపారులు సిండికేట్ అయి ధరలు పెంచుతున్నట్లు తెలుస్తున్నది. మార్కెట్లో కొంత కృత్రిమ కొరత సృష్టించి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. గతంలో కరోనా సమయంలో సాకుగా చూపి నూనెలు, పప్పుల ధరలు దాదాపు రెట్టింపు చేశారు. అప్పటి నుంచి అవే ధరలు ఇంకా పెరుగుతున్నాయి తప్పా తగ్గడం లేదు. పెట్రో ధరలు పెరగడంతో ధరలు పెరుగుతున్నాయని మరో సాకుగా చూపిస్తున్నారు. ఒక లీటరు పెట్రో ధరలు రూపాయో రెండు రూపాయలలో పెరిగితే ఒక్కో కిలో మీ ఐదారు రూపాయల వరకు ధరలు వస్తువులను విక్రయిస్తున్న సందర్భాలు ఎన్నో చూస్తున్నాం. మార్కెట్లో కొత్త పంటలు రాగానే ధరలు తగ్గుతాయని వ్యాపారులు మరో సాకు చెబుతారు. కొత్త పంట వచ్చే సమయానికి కాలం కలిసి రాలేదని పంటలు తక్కువ పండాయని మళ్లీ ధరలు పెంచుతున్నారు.

### ధరలను నియంత్రించాలి..



టోల్ రేట్లు పెరిగాని, పెట్రో ధరలు పెరిగాయని నిత్యావసరాల ధరలు పెంచుతున్నారు. గత యేడాది వర్షాలు ఆశించిన మేర కురవక కాలం లేదు. నీళ్లు కూడా లేవు. మరో వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పెరిగాయి. వ్యవసాయ పొలాలను ప్లాట్లుగా మారుస్తున్నారు. వ్యవసాయం చేసేవారి సంఖ్యం క్రమంగా తగ్గుతున్నది. గ్రామాల్లో కూలీలు కూడా దొరకట్లేదు. పెరిగిన ధరలతో సామాన్యుడికి తిప్పలు తిప్పడం లేదు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ధరలను నియంత్రించాలి.

*- యెన్నం రాఘవేందర్, మహేశ్ కిరాణం స్టోర్, జడ్చర్ల*

# మక్తల్‌కు మహర్దశ..?

- మంత్రి వర్గంలోకి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి..?
- మారనున్న మక్తల్ రూపు రేఖలు..
- బిసీ బిడ్డకు అవకాశం ఇవ్వాలంటున్న బీసీ నాయకులు



**ఆత్మకూర్ , జూన్ 23 ప్రభాతవార్త :** నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో మఖ్తల్ నియోజకవర్గంలో కలిపినటువంటి ఆత్మకూర్, అమరచింత, నర్వ మండలాల ప్రస్తుతం మఖ్తల్ నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గం పునర్వ్యవస్థీకరించే కార్యక్రమంలో భాగంగా వచ్చే నెల రెండవ తేదీన జరగనున్న నూతన మంత్రుల ప్రమాణ స్వీకారాలలో మఖ్తల్ నియోజకవర్గానికి చెందిన బీసీ ముదిరాజ్ వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి మంత్రిగా బాధ్యతలు చేపట్టినట్లుగా ప్రచారం రూపం అందుకున్న తరుణంలో మూడు మండలాల ప్రజలు సీనియర్ రాజకీయ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అమరచింత నియోజకవర్గంలో కొనసాగిన నాటి నుండి నేటి వరకు పై మూడు మండలాల కింద ప్రజలకు మంత్రి అందుబాటులో ఉండకపోవడం ప్రస్తుతం మఖ్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న వాకిటి శ్రీహరి మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నట్లుగా రాష్ట్ర నాయకుల నుంచి కూడా సమాచారం వెలువడుతున్న నేపథ్యంలో మఖ్తల్ నియోజకవర్గంలోని అమరచింత, ఆత్మకూర్, నర్వ మండల సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను సంతోషం వ్యక్తం చేస్తున్నారు 1978 నుండి ఎమ్మెల్యేగా కొనసాగిన వీరారెడ్డి కాపర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కేవలం ప్రభుత్వ విప్పుగానే బాధ్యతలు నిర్వర్తించగా అమరచింత నియోజకవర్గంలో నుండి రెండు పర్యాలయాలు శాసనసభ్యులుగా ఒకసారి మఖ్తల్ శాసనసభ్యులుగా కీర్తిశేషులు –మిగతా4లో..

# సెంచరీ దాటిన ఎల్ఓసిలు..

- వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన వనపర్తి ఎమ్మెల్యే
- సమయం ఏదైనా సేవే... పరమావధిగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే
- 193 రోజులో 105 ఎల్ఓసి ల పంపిణీ



బాధితులకు ఎల్ఓసి పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జూన్ 23 ప్రభాత వార్త :** సేవే పరమావధిగా భావించి ప్రతిక్షణం ప్రజల కోసం తపిస్తూ పనిచేస్తున్న మన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నిరుపేదల వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి 193 రోజుల్లో 105 ఎల్ఓసి లను బాధితులకు అందజేసి తన సేవాభావాన్ని రుజువు చేసుకున్నారు. 2023 డిసెంబర్ 9వ తేదీన వనపర్తి ఎమ్మెల్యేగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఆయన పేద ప్రజల ఇబ్బందులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు, అందులో అత్యవసర వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ..మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతున్నారు. పలు ఆసుపత్రులలో వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అత్యవసర సేవలు అందించేందుకు ఒక వ్యక్తిని ఏర్పాటు చేసి ఎక్కడ వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చూస్తున్నారు. నిరుపేదలైన తాము ప్రాణాపాయ స్థితిలో ఉండి ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో – మిగతా4లో..

# సీఎం రేవంత్‌రెడ్డిది చారిత్రాత్మక నిర్ణయం..

- డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి
- కేబినెట్‌లో రుణమాఫీ నిర్ణయంపై హర్షం
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్, ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 23 ప్రభాతవార్త :** రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కేబినెట్లో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి. మధుసూన్‌రెడ్డి అన్నారు. రుణమాఫీపై కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మల్లికార్జున్ చౌరస్తాలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ఇతర నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ 2022లో వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని, ఆ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమలు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. రుణమాఫీపై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాజీ మంత్రి మాటలు ఉన్నాయన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో విడతల వారిగా రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. రూ. 31 వేల కోట్లతో ఏకంగా రూ. 2 లక్ష రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రుణమాఫీకి సంబంధించి త్వరలో జిఓ రానుందన్నారు. జిల్లా రైతుల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

### కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి...

కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని టిపిసిసి ఉపాధ్యక్షులు, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ రైతు సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ముందుండి పోరాటం చేసిందన్నారు. దేశ చరిత్రలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.

సమావేశంలో మాజీ డిసిసి అధ్యక్షులు రంగారావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్‌కుమార్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, ఏపి మిథున్ రెడ్డి, సిజె బెనహర్, ఎన్‌పి వెంకటేష్, జహీర్ అక్తర్, వసంత, సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్ యదవ్, అజ్మత్ అలీ, ఫయాజ్, అవేజ్ పాల్గొన్నారు.

# పట్టుకొని వదిలేసారా...?

జడ్చర్ల మిని ట్యాంక్ బండ్‌లో నల్లమట్టి తరలింపు




నల్లకుంట మినీ ట్యాంక్ బండ్ నుంచి నల్లమట్టిని తరలిస్తున్న దృశ్యం

# ఆర్ఐ రహస్య విధులు...?!

- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- పంచనామాలు తయారు చేస్తున్నట్లు గుర్తింపు
- సెలవురోజు పని చేయాల్సిన అవసరం ఏముందని ఎమ్మెల్యే ఫైర్
- మహబూబ్‌నగర్ కలెక్టర్‌కు ఫిర్యాదు




ఆర్ఐతో వాగ్వాదం చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## బాధితుడికి ఫోను అప్పగింత



**ఆత్మకూర్ జూన్ 23 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని మోట్లంపల్లి గ్రామానికి చెందిన కావాలి రాజుకు చెందిన విలువైన ఫోను ఈనెల 13వ తేదీన పడిపోయిన నేపథ్యంలో కావాలి రాజు వెంటనే ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై నరేందర్ ప్రత్యేక తీసుకోని ఈసీఐఆర్ ద్వారా ఫోను ట్రేస్ చేసి చాకచక్యంగా వ్యవహరించడంతో ఎట్టకేలకు పోలీసులు ఫోన్ స్వాధీనపర్చుకున్నారు. ఫోన్ స్వాధీనపరుచుకున్న వెంటనే మోట్లంపల్లి గ్రామానికి చెందిన కావాలి రాజుని ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోయిన ఫోన్‌ను ఎస్సై నరేందర్ బాధితునికి స్వయంగా అందజేశారు. వినియోగదారులు ఎవరైనా సరే ఫోన్ పోయిన పక్షంలో తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పక్షంలో తప్పకుండా న్యాయం చేసేందుకు తాము ప్రయత్నిస్తామని ఎస్సై వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు తక్షణమే స్పందించి పోయిన ఫోన్‌ను అప్పగించిన ఎస్సై నరేందర్ ను పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలపడం విశేషం.

## ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టీఎంగౌడ్ జన్మదిన వేడుకలు..!!




**భూత్పూర్, జూన్ 23, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళీధర్‌గౌడ్ (టీఎంగౌడ్) జన్మదిన వేడుకలు ఆదివారం భూత్పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎం గౌడ్ నివాసంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. జన్మదినాన్ని పురస్కరించుకుని భూత్పూర్ మీడియా మిత్రులు గొడుగు వెంకటయ్య(వార్త), బి వెంకటేశ్వర్‌రావు(సాక్షి), శంకర్‌నాయక్(ఆంధ్రజ్యోతి). రాసన్ యాదగిరి(నమస్తే తెలంగాణ), అర్వ విజయ్‌కుమార్(ఆంధ్రప్రభ) తదితరులు టీ మురళీధర్‌గౌడ్‌ను పూలమాలలు, శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**అడ్డాకుల, జూన్ 23 ప్రభాతవార్త :** మండలంలోని కందూరు గ్రామానికి చెందిన చెన్నయ్య అనారోగ్యానికి గురై మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా నాయకులు మున్నూరు రమేష్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చెన్నయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎంపిటిసి మున్నూరు రాజు, రమేష్ యాదవ్, కొండన్న యాదవ్, పాపన్నయాదవ్, పిల్లిశ్రీను, బాల బుచ్చన్న, శివాజీ, రాములు యాదవ్, కాశన్న, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**అడ్డాకుల, జూన్ 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఏకకాలంలో తెలంగాణ రాష్ట్ర రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతా భావంగా ఆదివారం అడ్డాకుల మండల నాయకులు దేవరకద్ర కాంగ్రెస్ క్యాంపు కార్యాలయ ఆవరణలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు తోట శ్రీహరి, డిసిసి కార్యదర్శి గంగుల విజయమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి బగీ కృష్ణయ్య, ఎంపిటిసి శకుంతలమ్మ, సీనియర్ నాయకులు బుచ్చన్నగౌడ్, మేఘనాథ్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్

### విద్యార్థినీ, విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే




**మక్తల్ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ క్రీడా మైదానంలో ఒలంపిక్ రన్‌ను స్థానిక ఎమ్మెల్యే వాకిట శ్రీహరి ప్రారంభించారు. అనంతరం అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు పథకాలతో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సన్మానించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆత్మ సంతోషానికి ప్రతీకలుగా ఉంటాయని ప్రతి పాఠశాలలో యువతీ యువకులు క్రీడల్లో బాగా రాణించి మక్తల్‌కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో క్రీడల జిల్లా అధికారి వెంకటేష్, పిటి గోపాలం, కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్, గొల్లపల్లి నారాయణ, మందుల నరెందర్, నాగరాజు, బోయ నరసింహ, లొడ్డ అంజి పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 23 ప్రభాతవార్త :** జిల్లాలో వందలాది గ్రామ పంచాయతీలలో ఆరు నుంచి పదినెలల జీతాల బకాయిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గం.లకు జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, ఎం. వెంకటేష్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలోని గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున నూతన కలెక్టర్ కార్యాలయానికి ధర్నా జయప్రదానికి తరలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా మేజర్ గ్రామ పంచాయతీలో ఐదారు నెలలు, నూతనంగా ఏర్పడిన (తండాలు) గ్రామ పంచాయతీ చేసిన వాటిల్లో ఏడు నెలల నుంచి 12 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, సబ్బులు, నూనెలు, పనిముట్లు, చెప్పులు, డ్రస్సులు ఇవ్వడం లేదని, హెల్త్ చెకప్ చేయించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటూ ఇవ్వలేదని నెలల తరబడి జీతాలు ఇవ్వడం లేదని వారు వాపోయారు. నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై స్పందించాలని సోమవారం జరిగే ధర్నాకు గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తుర తరలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మూడు దశాబ్దాల కల నెరవేర్చిన వేళ..

**భాషా పండితులకు పదోన్నతులు,**
**ఉపాధ్యాయులకు బదిలీలపై హర్షం**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సత్కరించిన**
**టిపిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు**
**గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి**



సీఎం రేవంత్‌రెడ్డి బొకే అందజేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 23 ప్రభాతవార్త :** 30 ఏళ్ల భాషా పండితుల కల నెరవేర్చడమే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాది మంది ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు ఉపాధ్యాయులకు బదిలీలకు అవకాశం కల్పించడంతో ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాకుండా ఈ ప్రక్రియ అంతా గతంలో ఎప్పుడు లేనంత న్యాయపరంగా ఎన్ని చిక్కులు వచ్చినా ఎక్కడ తప్పులు లేకుండా వ్యక్తులకు ప్రాధాన్యత కాకుండా మొత్తం వ్యవస్థకు ప్రముఖ ప్రాధాన్యతను ఇచ్చేటట్లు అధికారులను పురమాయించి అనునిత్యము అధికారులతో చర్చిస్తూ ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ మేరకు హైదరాబాదులో సీఎం రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులు మాణిక్‌రాజ్, ముఖ్యమంత్రి ప్రధాన సహాయకుడు బుర్రా వెంకటేశం, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి విజయ దేవసేనను కలసి కృతజ్ఞతలు తెలిపారు. టిపిఆర్ టియు వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో సుమారు 38 సంఘాలు ఆదివారం ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించారు.

**మాట తప్పని ప్రజా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి...**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పరని గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ముందే ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సమయంలోగా అంటే జులై 1వ తేదీ వరకు విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడతామని ఉపాధ్యాయులకు వృత్తిపరమైన ఇబ్బందులు లేకుండా చూస్తానని చెప్పి దగ్గరుండి దశాబ్ద కాలంపైగా ఉన్న ఎన్నో అపరిష్కృత సమస్యలను తీర్చి బదిలీలు పదోన్నతులు అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నంతకాలం విద్యా వ్యవస్థకు మంచి రోజులు ఉంటాయని ఆయన అన్నారు.

### కెనాల్‌లో భూములు కోల్పోయిన రైతులకు

# నష్టపరిహారం చెల్లించాలి..

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్



పెండింగ్లో ఉన్న సింగోటం గోపాల్దిన్నె లింకు కెనాల్‌కు పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

**వీపనగండ్ల జూన్ 23 ప్రభాతవార్త :** సింగోటం చెరువు నుంచి గోపాల్దిన్నె రిజర్వాయర్‌కు తవ్విన లింకు కెనాల్ లో భూములు కోల్పోయిన కేఎల్ఐ సాగునీటి తరలింపుకు తవ్విన కాలువలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వనపర్తి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. సిపిఐ వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, జె రమేష్, గోపాల కృష్ణ, వంకా గోపాల్, వీపనగండ్ల మండల నాయకులు ఎం కురుమయ్య ఆదివారం బొల్లారంలో భూములు కోల్పోయిన కాలువలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వీపనగండ్ల మండలం బొల్లారం సర్వేనెంబర్ 605,609లలో 48 మంది రైతులు మొత్తం 52 ఎకరాల భూమిని కోల్పోయారన్నారు. రెండేళ్ల క్రితం ఉన్న ఎమ్మెల్యే పంటల పరిహారం పేరుతో ఎకరాకు ఒక పంటకు రూ.35000 మాత్రమే ఇప్పించి ఆ తర్వాత పట్టించుకోలేదన్నారు. ఎకరాకు 12 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇస్తామని చెప్పినా గత ప్రభుత్వంలో పని చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆయన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. గత రెండేళ్లుగా కాలువలు తవ్వివటంతో పంటలు వేసుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.

భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరకు మూడు రేట్లు ధర నష్టపరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ కాలువలో భూములు కోల్పోయిన రైతులందరిని సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగోటం రిజర్వాయర్ లింకు కెనాల్ పనులు ప్రారంభించే లోపు నష్ట పోయినటువంటి రైతులకు నష్టపరిహారం అందించి పనులు మొదలు పెట్టి రైతులకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు.

## ఎస్జీటీల ప్రమోషన్‌లను ప్రత్యక్ష కౌన్సిలింగ్ ద్వారా చేపట్టాలి

### తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్



**ఉప్పునుంతల, జూన్ 23 ప్రభాతవార్త :** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదోన్నతులను ప్రత్యక్ష కౌన్సిలింగ్ పద్ధతి ద్వారా నిర్వహించాలని జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ సుదీర్ఘకాలం తర్వాత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల కోసం షెడ్యూల్ విడుదల చేసి అందుకు అనుగుణంగా కేటగిరీల వారిగా బదిలీలు, పదోన్నతులు నిర్వహించడం హర్షణీయమన్నారు. సాంకేతిక కారణాల వల్ల మల్టీజోన్ 1లో ఎస్‌జిటి నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నత పొందే క్రమంలో అర్హత కలిగిన ఉపాధ్యాయులకు ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్టులలో ప్రమోషన్ పొందడంతో సీనియార్టీ లిస్టులో వారి తర్వాత ఉన్న ఎస్జీటి టీచర్లకు అన్యాయం జరిగిన విషయం తెలిసిందేనన్నారు. ప్రస్తుతం మల్టీజోన్ 2లో అలా జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ప్రత్యక్ష పద్ధతిలో పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించినట్లయితే అలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఉపాధ్యాయుడికి న్యాయం జరిగి ఖాళీలన్నీ కూడా భర్తీ అయ్యి ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. 8 సంవత్సరాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న టీచర్ల పదోన్నతులలో సెకండరీ గ్రేడ్ తత్సమాన ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందేటప్పుడు ఒకటి కన్నా ఎక్కువ సబ్జెక్టులలో ప్రమోషన్ పొందుటకు అర్హత ఉన్న ఉపాధ్యాయులకు మల్టీజోన్ 1లో వారి అర్హతను బట్టి ఒకటి కన్నా ఎక్కువ ప్రమోషన్ ఆర్డర్స్ వచ్చాయి. వారు ఒకే సబ్జెక్టును ఎంచుకున్న కారణంగా తదుపరి సీనియార్టీలో ఉన్న ఎస్జీటి ఉపాధ్యాయులకు ప్రమోషన్ రాకుండా కొన్ని ఖాళీలు అలాగే మిగిలిపోయాయి. ప్రస్తుతం మల్టీజోన్ 2లో రెండు, మూడు రోజులలో ఎస్జీటీల పదోన్నతులు ప్రారంభం అవుతున్న సందర్భంగా ఇక్కడ ఒక్కటి కన్నా ఎక్కువ సబ్జెక్టులలో ప్రమోషన్ పొందే ఉపాధ్యాయులకు ఇలాంటి పరిస్థితి రాకుండా సబ్జెక్టు వారిగా సమయాన్ని కేటాయించి ప్రమోషన్ ఇస్తే ఒక ఉపాధ్యాయులు ఒకే సబ్జెక్టును ఎంచుకోవడానికి ఆస్కారం ఉంటుంది. దీనివలన తదుపరి సీనియార్టీ లిస్టులో ఉన్న ఉపాధ్యాయులకు కూడా ప్రమోషన్లు రావడం వల్ల ఖాళీలు భర్తీ అవుతాయి. దీనిని ప్రభుత్వం గుర్తించి ప్రత్యక్ష పద్ధతిలో లేదా ఆన్‌లైన్‌లో అయితే సబ్జెక్టు వారిగా సమయాన్ని కేటాయించి పదోన్నతులు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## పదవి విరమణ తర్వాత సామాజ సేవకు అంకితం కావాలి

### సన్మానసభలో వాకిటి శ్రీధర్ మాజీ వైస్ చైర్మన్



రిటైర్ అయిన ఉద్యోగులను సన్మానిస్తున్న మాజీ వైస్ చైర్మన్

**వనపర్తి ప్రతినిధి జూన్ 23 ప్రభాతవార్త :** గంగారం హైస్కూల్ నందు జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన ప్రకాష్ రావు శనివారం నాడు రిటైర్డ్ అయిన సందర్భంగా జంగిడిపురం కాలనీవాసులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రకాష్ రావు దంపతులకు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రకాష్‌రావు చాలా సౌమ్యుడని వారు వనపర్తి హైస్కూల్ నందు వివిధ పాఠశాలలో పనిచేసి విద్యార్థులలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. వారు పదవీవిరమణ తర్వాత సమాజసేవకు సమయం ఇవ్వాలని అన్నారు. వారి విశ్రాంత సమయంలో భగవంతుడు అన్ని విధాలుగా సహకరించి వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇచ్చి ప్రశాంత జీవితం గడిపేవిధంగా వుండాలని కోరారు. నారాయణ్ రెడ్డి, విజయ్ కుమార్, రాంరెడ్డి, వరప్రసాద్ రావు, మదిలేటి, రఘువర్దన్ రెడ్డి, ప్రేమలత, మాధవి, జగపతి రావు, కృష్ణా రెడ్డి, వినోద్, జయలక్ష్మి, సి.ఐ మధుసూదన్, గంధం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవులు కూచుకుల్ల వంశీయులు



**బిజినపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :** ఈ ప్రాంత అభివృద్ధిలో కూచుకుల్ల వంశీయుల పాత్ర ఎంతో ఉందని పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్‌చేసి టపాసులు పేల్చారు. మిఠాయిలు పంచిపెట్టి ఎమ్మెల్యే రాజేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో 50 ఏళ్లనాడే కూచుకుల్ల వంశీయుల అభివృద్ధి జాడలు నేటికి శాశ్వతంగా నిలిచిపోయి కనిపిస్తున్నాయి అన్నారు. మండలంలోని గంగారి, షాయన్‌పల్లి, పాలెం గ్రామాల్లో కూచుకుల్ల అభివృద్ధి జాడలు నేటికి కనిపిస్తాయన్నారు. జడ్పీ ఛైర్మన్‌గా ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదరరెడ్డి ఈ మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మరింత అభివృద్ధి చేసి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా పనులు చేపట్టాలని కోరారు. జన్మదిన వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు మిద్దె రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కెటి తిరుపతయ్య, రామచందర్, బంగారి పర్వతాలు, ఈశ్వర్, మాన్యనాయక్, అమృత్‌రెడ్డి, హరీశ్వర్‌రెడ్డి, మహేందర్, చంద్రగౌడ్, రామచందర్, రామకృష్ణ, జెకె శ్రీశైలం, వాల్యానాయక్, బిసి సంఘం నాయకులు భగవంతుగౌడ్, తిరుపతయ్య, పరశురాములు, దస్తగిరి పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్‌లో పెరుగుతున్న నీటిమట్టం

**దేవరకద్ర, జూన్ 23 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం పెరగడం ప్రారంభమైంది. వర్షాలు కురుస్తుండటంతో క్రమేపి ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడం ప్రారంభమైంది. గత 5 రోజులు క్రితం 10 ఫీట్లు ఉన్న నీటిమట్టం ఆదివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో 13 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**వీపనగండ్ల జూన్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 25 న మంగళవారం ఉచిత కంటి వైద్య కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ మురళి తెలిపారు. ఉమ్మడి వీపనగండ్ల చిన్నంబాయి మండలాల్లోని కంటి రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిబిరానికి వచ్చే కంటి రోగులు ఆధార్ కార్డ్ , రేషన్ కార్డులను తమ వెంట తీసుకురావాలని వారిని గుర్తించి పాలమూరులోని ఎనుగొండ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని కంటిరోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వెంకట్రామిరెడ్డి భౌతిక దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**అడ్డాకుల, జూన్ 23 ప్రభాతవార్త :** మండలంలోని పొన్నకల్ గ్రామానికి చెందిన ఎంపిపి నాగార్జునరెడ్డి తండ్రి దోనూరు వెంకట్రామిరెడ్డి శనివారం సాయంత్రం అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వెంకట్రామిరెడ్డి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరితో పాటు మిథున్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి గంగుల విజయమోహన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, హేమవర్ధన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం



**వెల్దండ, జూన్ 23 ప్రభాతవార్త:** వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మడేలయ్య దేవాలయానికి భైరాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దార్లకుమార్ రూ.50వేలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందించారు. దేవాలయాభివృద్ధికి తన వంతు సహయ సహకారాలు అందిస్తానన్నారు. త్వరితగతిన దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**వెల్దండ, జూన్ 23 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ పాండు ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బీజేపీ పార్టీ నాయకులు వై.విజయేందర్‌రెడ్డి, చిందం కృష్ణయ్యతో పాటు పలువురు సేకరించిన ఆర్థిక సహాయం రూ.16వేలను ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామకృష్ణ, జంగయ్య సాగర్, వెంకట్‌సాగర్, రవి, శ్రీధర్, మల్లేష్, విష్ణుతో పాటు తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సుడిగాలి పర్యటన...!

**పలువురు ప్రముఖ డాక్టర్ల పరామర్శ...! పలు శుభకార్యాలకు హాజరు...!**

**వనపర్తి ప్రతినిధి జూన్ 23 ప్రభాతవార్త :** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఈరోజు ప్రముఖ డాక్టర్లు లివింగ్ స్టేన్, మురళీధర్,రమేష్ బాబు గుండె చికిత్స చేయించుకోని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మీరు త్వరగా కోలుకోవాలి అని మీ సేవలు సమాజానికి అవసరమని అన్నారు. సాక్షి రిపోర్టర్ యాసిన్ మరణించిన తర్వాత ఆయన భార్య షాహనాజ్ బేగంకి నిరంజన్ రెడ్డి డబల్ బెడ్ రూమ్ కేటాయించారు. వారి ఆహ్వానం మేరకు ఆ ఇంటిని నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, జర్నలిస్టు నిరంజన్ ఇండ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు ఫజల్ కుమార్తె బర్త్ డే వేడుకలలో పాల్గొని చిన్నారని ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీదర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, చిట్యాల రాము, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### రైతు రుణమాఫీ సంబరాలు..

## తీరిన రైతు రుణ గోస...!

**సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ రైతుల ఆనందాన్ని అందరితో పంచుకుందాం**

**పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్**

**పెద్దమందడి జూన్ 23 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పిలుపు మేరకు ఆదివారం పెద్దమందడి మండల కేంద్రంలో మండల ఎంపీపీ రఘు ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతుల కలిసి రైతు రుణమాఫీ సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రాల్లో బాణాసంచా కాల్చి రైతులకు మిఠాయిలు తినిపించుకున్నారు. వారి రుణ బాధలు తొలగాయని ఆనందపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డుల పంపిణీ, పదేళ్లపాటు రైతురుణమాఫీ కోసం ఎదురుచూసిన రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్ను దన్నుగా నిలిచిందని ఆయన అన్నారు. ఆగష్టు 15లోపు ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు సర్వం సిద్ధం చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, జగత్‌పల్లి గట్టు యాదవ్, పుల్లన యాదవ్, బుచ్చన్న, శివ యాదవ్, అల్వాల సుదర్శన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కురుమూర్తి, జగత్‌పల్లి చంద్రయ్య, రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కేంద్రంలో ఏరువాక పౌర్ణమి పండగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతిఏటా ఏరువాక పౌర్ణమి సందర్భంగా ముంగారు సంస్కృతి పండగ రాయచూర్ మున్నూరు కాపు కమిటి ఆధ్వర్యంలో రాయచూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించారు. అక్కడ జరిగిన ఎద్దుల బండలాగుడు పోటీలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయచూర్ మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మక్తల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్, ఎల్కోటి నారాయణరెడ్డి, రాయికోడ్ ఆనంద్, నాగరాజు, ఓబ్లేష్, వెంకట్రాములు, నాగేశ్వర్‌రావు, తమ్మప్ప పాల్గొన్నారు.



## భూమి కోల్పోయినా రైతులకు న్యాయం చేయాలి..

**రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డికి వినతి పత్రం**

**వనపర్తి ప్రతినిధి జూన్ 23 ప్రభాతవార్త :** వనపర్తి మండలం, నాగవరం శివారులోని సర్వే నెం: 200, 86 లలో రైతులకు ఇచ్చిన పట్టాలు ఎన్.ఓ.సి గురించి జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్, మాజీ మంత్రికి బోసమ్మతాండ, బీక్యాతాండ, మర్రికుంట, నాగవరం గ్రామాల ప్రజలు వనపర్తి మండలం, నాగవరం శివారులోని సర్వేనెం:200,86 లలో తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తు వస్తున్నాము. గత ప్రభుత్వం మెడికల్ కాలేజి తీసుకువస్తున్నామని భూములు కాళీ చేయాలని రైతులపై ఒత్తిడి తీసుకువచ్చారు. అట్టి ఒప్పందం జరిగింది. భూమి కోల్పోయినా రైతులకు ఎకరాకు 0-05 గుంటల చొప్పున నిరుపేదలకింద గుర్తించి ఒక్క కుంటకు ఒక పట్టా రూపంలో ఇవ్వడం జరిగింది. కానీ ఎన్.ఓ.సి ఇస్తామని నాటి మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కావున మా నిరుపేదల పైన దయవుంచి ఎన్.ఓ.సి కాపిని పట్టాలు ఇచ్చిన రైతులందరికి ఇచ్చి మాకు మీ యొక్క తోడ్పాటునందించి న్యాయం చేయాలని రైతులు కోరారు.



## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**మాగనూరు,జూన్ 23 ప్రభాతవార్త :** మండలంలోని నేరెడుగాం పెద్దవాగు సమీపంలో అక్రమ ఇసుకను తరలిస్తుండగా తెల్లవారుజామున కానిస్టేబుళ్లు రాజశేఖర్, కృష్ణప్రసాద్ పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఇసుక ట్రాక్టర్‌ను గమనించి పరిశీలించగా ట్రాక్టర్ ఇసుకతో నిండి ఉండడం చూసి అనుమతి పత్రాలు చూపించమని అడగగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండడంతో ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలించడం చట్టబద్ధంగా నేరమని ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని. మారెప్ప తండ్రి మారెప్ప సంగంబండ ట్రాక్టర్ నంబర్ టిఎస్ 38 టి0723 సొట్టోల రవి తండ్రి తిమ్మప్ప టిఎస్ 38 టి 0732 రాజురెడ్డి తండ్రి కృష్ణారెడ్డి టిఎస్ 3 టి 9432 మూడు ట్రాక్టర్లను, డ్రైవర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అబ్దుల్ ఖాదర్ తెలిపారు.



## అచ్చంపేట ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి

**ఉప్పునుంతల,జూన్ 23 ప్రభాతవార్త :** అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణకు త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణతో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుద్దటి బాలరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతుడైన డా. వంశీకృష్ణ వైద్యుడిగా ఈ ప్రాంతంలో పేద ప్రజలకు వైద్య సేవలను సుదీర్ఘకాలంగా అందిస్తున్నారని ఆయన అన్నారు. పార్టీ పిలుపు మేరకు అంకిత భావంతో ఆయన ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తి అన్నారు. గత పది సంవత్సరాలుగా పార్టీ అధికారంలో లేకపోయినా అధిష్టానం పిలుపు మేరకు ఈ ప్రాంతంలో పార్టీ కార్యక్రమాలను చేపడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. పార్టీలో చేరినప్పటి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ విధేయుడుగా ఉన్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆయన కోరారు.



# రైతులకిచ్చిన హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,**

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**

**-దేవరకద్రలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

**దేవరకద్ర,జూన్ 23 ప్రభాతవార్త:** కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీకి కట్టుబడిఉందని జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు.దేశంలో ఏ ప్రభుత్వం కూడ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయలేదన్నారు.దేవరకద్రలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతులు,కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలతో కలసి ఘనంగా సంబరాలను నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకొన్న ముఖ్యమంత్రి,మంత్రులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలుగలేదన్నారు.దేవరకద్రకు డిగ్రీ కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి,ఆర్థిక అనుమతులు ఇచ్చిన మల్లు భట్టి విక్రమార్కలకు ఎమ్మెల్యే సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో పదేళ్ళు ఉండి కూడ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయకుండా విధ్యార్థులకు మోసం చేసిందన్నారు.తాము ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దేవరకద్ర నియోజకవర్గంలో దశాబ్దాల కల నెరవేర్చామన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి,హన్మంత్‌రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,రాఘవేందర్‌రెడ్డి,ఆదిహన్మంత్‌రెడ్డి,లక్ష్మీకాంత్‌రెడ్డి,నరిసింహ్మారెడ్డి,రఘువీరవర్మ,కొండ శ్రీనివాస్‌రెడ్డి,రాం పండు,నర్వశ్రీనివాస్‌రెడ్డి, జమీల్,జవహార్,ఫారూఖ్,ఇనాయత్,కుద్బూ,శ్రీనివాస్‌సాగర్,నారాయణగౌడ్‌లతో పాటు మండలంలోని ఆయా గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జియంఆర్



నాయకులతో కలిసి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే

# అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది...

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 23 ప్రభాతవార్త:** రక్తదానం చేయడం వల్ల ప్రాణపాయ నుంచి మనుషులను కాపాడవచ్చునని ఎమ్మెల్యే ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డిపేర్కొన్నారు. అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని ఆయన తెలిపారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో 175 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ... అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని, ప్రమాదం జరిగినప్పుడు ప్రాణపాయ స్థితి నుంచి కాపాడటంలో రక్తం చాలా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేయడం వల్ల రాష్ట్రంలో రక్తం కొరత నివారించవచ్చునన్నారు. సామాజిక సేవలో రెడ్‌క్రాస్ సేవలు ముందు వరుసలో ఉన్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రక్తదానంలో పాల్గొన్న యువకులకు రక్తదాన సర్టిఫికెట్లను అందించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కూచకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సరితతో కలిసి ఎమ్మెల్యే వీల్‌చైర్స్‌ను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యేను పలువురు నాయకులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే




వికలాంగులకు వీల్‌చైర్స్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

# పంట రుణమాఫీ బిల్లుపై క్యాబినేట్ మీటింగ్‌లో ఏకగ్రీవంగా ఆమోదం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జూన్ 23 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో రైతులు పంట మీద తీసుకున్న రెండు లక్షల రుణమాఫీ చేయడానికి క్యాబినేట్ మీటింగ్‌లో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన ముఖ్యమంత్రి, మంత్రి మండలి సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ రాజీవ్ చౌక్ దగ్గర రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చిన్నారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అసెంబ్లీ ఎన్నికలు మేనిఫేస్టోలో ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి పంటల పైన తీసుకున్న రెండు లక్షల వరకు రుణమాఫీ ని మాఫీ చేయాలని క్యాబినేట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి, మంత్రి మండలి సభ్యులు అందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. కావున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుంది. గత కాంగ్రెస్ హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. గత భారాస ప్రభుత్వంలాగా విడతలవారీగా కాకుండా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తా అని అనడం కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మర్ మియా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, రాగి వేణు, చీర్ల జనార్ధన్, చెన్న రాములు, కోల వెంకటేష్, కౌన్సిలర్ పద్మ పరశురాం, అక్తర్, అనీష్, మెంటంపల్లి రాములు, దివాకర్, రోహిత్, జానకి రాములు, ఎండి బాబా, వెంకటేశ్వర్, రెడ్డి, దాశరాజుల భాస్కర్, అబ్దుల్లా, ఎల్లయ్య, ఆనందరావు, కుమ్మరి గోవింద్, విష్ణువర్ధన్ రెడ్డి, మసికొండ, సిరివాటి సురేష్, సహదేవుడు, పాతపల్లి చంద్రశేఖర్, గడ్డం వినోద్, నరసింహ , దిలీప్, రాంబాబు, నాగవరం వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, చంద్రశేఖర్, లలిత, విజయ్, శివ, నవీన్, కుమార్, చరణ్, రవి, సందీప్, మహేష్, పురుషోత్తం, కార్తీక్, మౌలాలి, రామ్ చరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# మొలచింతలపల్లిని సందర్శించిన జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు

**కొల్లాపూర్,జూన్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన మొలచింతలపల్లి గ్రామంలోని ఆదివాసి మహిళ ఈశ్వరమ్మను తన భూమిని దుండగులకు రాసి ఇవ్వలేదని పది రోజులుగా హింసించిన సంఘటనపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ స్పందించింది. ఆదివారం కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామాన్ని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తో కలిసి సందర్శించారు. మొలచింతలపల్లి గ్రామంలోని బాధిత ఆదివాసీ ఈశ్వరమ్మ ఇల్లును సందర్శించి అక్కడ ఆదివాసీ గిరిజనులను ఈశ్వరమ్మకు జరిగిన సంఘటన గురించి ఆరా తీశారు. ఆదివాసీ గిరిజనులు నివాసం ఉండే కాలనీ స్థితిగతుల గూర్చి అక్కడి గిరిజనులు విస్తూపోయే సమస్యలు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన కమిషన్ సభ్యులు ఉస్సేన్‌నాయక్ అక్కడే ఉన్న ఆర్డీఓ, తహసిల్దార్‌ను గిరిజనుల భూ సమస్యల గురించి నిలదీశారు. అనంతరం జాతీయ కమిషన్ సభ్యులు ఉస్సేన్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా గిరిజనుల స్థితిగతులు మారలేదని అన్నారు. 20 సంవత్సరాల క్రిందట అడవులలో ఉన్న ఆదివాసి గిరిజనులను మొలచింతలపల్లి గ్రామానికి తీసుకొని వచ్చి ఒక మాజీ ప్రజా ప్రతినిధి ఆధీనంలో ప్రభుత్వం భూమిని గిరిజనులకు ఇచ్చారు కానీ ఇంకా వారి పేరుమీద పట్టాలు ఇవ్వలేదని మాజీ ప్రజాప్రతినిధి పేరు మీదనే భూమి ఉండడంతో రైతుబంధు డబ్బులు రైతులకు అందడం లేదని ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో చర్చించి గిరిజనుల సమస్యలు పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ బిజెపి జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్‌రావు, బిజెపి పార్లమెంట్ ఇంఛార్జి పోతుగంటి భరత్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, ఆర్డీఓ, తహసిల్దార్, గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌ను సందర్శించిన బిజెపి నాయకులు

# పెల్ల బట్టికి అందిస్తున్న మిషన్ భగీరథ లీకేజీ నీరు...

**వీపనగండ్ల జూన్ 23 ప్రభాతవార్త :** వేసవిలో తాగునీటికి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న వాటిని సరి చేసే మిషన్ భగీరథ అధికారులకు పైప్‌లైన్ లీకేజీ కానరావడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆ పైపులైన్ ద్వారా దాదాపు నాలుగు ఎకరాలకు పైగా సాగునీరు పారుతున్న, పెల్లబట్టికి సప్లై ఇదేచ్చగా మామిడి తోటకు సప్లై అవుతున్న అది కానరాదా అని రోడ్డు వెంబడి వెళుతున్న ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. వీనపగండ్ల మండల కేంద్రం నుండి చిన్నంబావి మండలాలకు మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీరు పథకంలో పైపులైన్లు లీకేజీ అవుతున్న వాటిని అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లు పట్టించుకోకపోవడం శోచనియం వీపనగండ్ల నుండి అమ్మాయి పల్లికి పోతున్న రహదారి పక్కన పేల్లబట్టి సమీపంలో ఉన్న రోడ్డు వెంబడి మిషన్ భగీరథ పైప్‌లైన్ అక్కడి గ్రామాలకు వెళ్ళింది దాని ద్వారా త్రాగునీరు సరఫరా అవుతుంది. అయితే దాదాపు రెండు సంవత్సరాలకు పైగా ఆ రోడ్డు వెంబడి పోయిన పైపులైను లీకేజీ ద్వారా ఆ పక్కన ఉన్న రైతు నాలుగు ఎకరాల సాగు భూమి కి నీరు పైపుల ద్వారా సప్లై చేసుకుంటున్నాడు అంతేగాక పేల్లబట్టి పోసి నిర్మాణం చేపట్టే దానికి కూడా ఉపయోగించుకుంటున్నాడు ఈ రకంగా పైపులైను లీకేజీ కావడం వల్ల నీరు వృధాగా పోవడం ద్వారా ప్రజలకు త్రాగునీరు ఇబ్బంది బాగా వస్తుంది ఇదొక్కటే కాక బొల్లారం అడ్డరోడ్డు సమీపంలో ఉన్న నీటి ట్యాంకు ద్వారా మీరు కూడా వృధాగా పోవడం వల్ల అక్కడ రైతులు సాగునీటికి ఉపయోగించుకుంటున్నారు వీటిపైన అధికారులు దృష్టి సారించి పైప్‌లైన్లు సరిచేయాలని రోడ్ల వెంబడి వెళ్లే ప్రజలు అధికారులను కోరుతున్నారు.



పైపులైన్ల ద్వారా మామిడి తోటలకు సప్లై చేస్తున్న నీరు

3 పెల్లబట్టి కి కూడా పైపులైన్ ద్వారా వచ్చినటువంటి నీరు సప్లై



పైప్‌లైన్ లీకేజీ తో పైకి వస్తున్న నీరు

## జ్ఞాన సరస్వతి వాత్సల్య మందిరంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 23 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలోని జ్ఞాన సరస్వతి వాత్సల్య మందిరంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి సతీమణి డాక్టర్ సరితతో కలిసి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. వాత్సల్య మందిరంలో ఉన్న అనాధ పిల్లలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస నాయకులు తీగల దినేష్, నానిగౌడ్, మణిదీప్ తదితరులు ఉన్నారు.



## విద్యుదాఘాతానికి గుర్రై గేదే మృతి

**కల్వకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త:**చారకొండ మండలం జూపల్లి గ్రామంలో ఆదివారం విద్యుదాఘాతానికి గుర్రై గేదే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బాధితురాలు బండ్ల లక్ష్మమ్మ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తన వ్యవసాయ పొలంలో గేదేను మేపుతుండగా పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ వైర్లకు ప్రమాదశాత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందినది. మృతి చెందిన గేదే విలువ సుమారు రూ.80వేల వరకు ఉంటుందని, ప్రభుత్వ పరంగా బాధితురాలిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. పశువైద్యులు శివరాం మృతి చెందిన గేదేను పరిశీలించారు.



## ఎమ్మెల్యే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 23 ప్రభాతవార్త:**ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తూడుకుర్తి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఖాజాబాబాతో పాటు 24 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిగనే ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్వగ్రామమైన తూడుకుర్తి గ్రామం నుంచి యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు కలిసి ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి స్వాగతం పలికారు.

## విజయవాడకు బస్సు ప్రారంభం

**మక్తల్,జూన్ 23 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణం నుండి గుంటూరు మీదుగా విజయవాడకు నూతనంగా ఆర్టీసి బస్సు సేవలను ఆదివారం ప్రారంభించారు. నారాయణపేట డిపోకు చెందిన సూపర్ డీలక్స్ బస్సు సర్వీసు ప్రతిరోజు సాయంత్రం 4 గం.లకు మక్తల్ బస్టాండ్ నుంచి బయలుదేరి తెల్లవారుజామున 3 గం,లకు విజయవాడకు చేరుకుంటుందన్నారు. తిరిగి మరుసటిరోజు మధ్యాహ్నం 12 గం.లు విజయవాడ నుండి బయలు దేరి రాత్రి 9.40 గం.లకు మక్తల్‌కు చేరుకుంటుందన్నారు. మక్తల్, మహబూబ్‌నగర్ నారాయణపేట ప్రాంత వాసులు ఈ బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసి సిబ్బంది కోరారు. కార్యక్రమంలో ఆర్టీసి ట్రాఫిక్ గైడ్ మహబూబ్ అలీ, రంగదాసు, సిబ్బంది గోవిందు, నవీన్, బికె కుమార్, చాంద్ పాషా పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిన్నచింతకుంట,జూన్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984,1985లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు పలకరింపులు, ఆలింగనాల నడుమ నెమరేసుకున్నారు. సరిగ్గా 40 ఏళ్ల తరువాత వారంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఉన్నతంగా ఎదిగేందుకు, విద్యా బుద్దులు నేర్పిన గురువులు గుర్తు చేసుకున్నారు. నేడు ఎక్కడెక్కడో ఏస్థాయిలో జీవిస్తున్నాము తమ పరిచయాలను తెలుపుతూ ఆనాటి గురువులైన లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, డేవిడ్, కురుమయ్య, లక్ష్మయ్య, రఫీయొద్దిన్‌లతో ఆనాటా జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. సుమారు 41 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. పూర్వ విద్యార్థులు మేరమ్మ, లలిత, శారద, శ్రీదేవి, బాలేశ్వర్‌గుప్తా, జి. పిలోగు, రహమత్, అబ్దుల్‌హక్, వెంకటేష్, వెంకటన్న, దౌల, అబ్దుల్ ఖాదర్, కలీం, కరీం, షరీఫ్, రఘువీర్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాసులు, జగదీష్ పాల్గొన్నారు.

## పల్లెలు ఎరుగని..
# పల్లె వెలుగులు..!

**( మొదటి పేజీ తరువాయి భాగం..)**
రాష్ట్ర స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులమంటూ చెప్పు కుంటూ పబ్బం గడుపుతున్నారే తప్ప ప్రజల రవాణా సౌకర్యం కోసం నడు స్తున్న ఒకే ఒక్క బస్సును కూడా నడిపించడానికి వారికి సమయం కుదరడం లేదా అని మండల వాసులు మదన పడుతున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు గ్రామాలకు వస్తే హడావుడి చేయడానికి సమయం దొరకుతుంది కానీ ప్రజల సమస్యలను పరిష్కరించి బస్సులను యదావిధిగా నడిపించేందు కు సమయం ఎందుకు దొరకడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను పునరద్ధరణ చేసి యదావిధిగా బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని గతంలో ఎమ్మెల్యేల ముందు ప్రగల్భాలు పలికిన నాయకుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి.

**పాలక ప్రతిపక్షాల అలసత్వమే కారణమా.?**
మండలంలో ఎక్కడైన సమస్యలు నెలకొన్నాయంటే ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం, పాలక పక్షంతో కుమ్మక్కు కావడంమే సమస్యల పరిష్కారం కాకపోవడం నిదర్శనంగా మారింది. ప్రజల సమస్యలను ప్రజలు అడగక ముందే పరిష్కరించాల్సిన పాలక పక్షం అలసత్వం వహించడంతోనే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోలేక పోతున్నాయి. ప్రతినిత్యం ఎంతో మందిని తమ ప్రాంతాలకు చేరవేస్తున్న ఆర్టీసీ బస్సులు మండల కేంద్రానికి, మండలంలోని ఆయా గ్రామాలకు దర్శనమివ్వకపోయిన ప్రతిపక్ష, పాలక పక్ష ప్రజా ప్రతినిధులు తమ స్వంత వాహనాల్లో తిరుగుతుంటే ప్రజా సమస్యలు వారికెలా తెలుస్తాయని ప్రశ్నిస్తున్నారు. కనీసం పాలక ప్రతిపక్షం నాయకులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని గ్రామానికి రావాల్సిన ఆర్టీసీ బస్సును పున: ప్రారంభించడానికి ఏ ఒక్క నాడు అయిన డిపో మేనేజర్లతో మాట్లాడిన పాపన పోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య ప్రజలు ఒక ప్రాంతం నుంచి మరొ ప్రాంతానికి వెళ్లాలంటే ఆర్టీసీ బస్సులను నమ్ముకొని బస్సు వచ్చే వరకు వేచి చూస్తూ ప్రయాణం కొనసాగిస్తారు. కానీ గ్రామాలకు ఆ బస్సు రాకపోవడంతో తమ అవసరాలను తీర్చుకునేందుకు ఇతర ప్రాంతాలకు ఎలా వెళ్లాలనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. పల్లె ప్రగతి కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల్లో హడావుడి చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు మా గ్రామానికి వచ్చే బస్సు రావడం లేదని, ఆ బస్సును నడిపించే విధంగా చూడాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించిన పెడ చెవిన పెడుతున్నారే తప్ప రావాల్సిన బస్సు మాత్రం గ్రామానికి రావడం లేదనే చెప్పుకొచ్చారు.

### బస్సులను పునరుద్ధరించాలి
**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్‌యాదవ్**



కల్వకుర్తి డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు వంగూరు మండలం ఉమ్మాపూర్-డిండి బస్సు గత కొన్ని నెలలుగా నడవకపోవడం వల్ల సాధారణ ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ఉమ్మాపూర్-డిండి బస్సును పునరద్ధరించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. కొన్ని సంవత్సరాలుగా ఉమ్మాపూర్-డిండి బస్సు ఉదయం, సాయంత్రం వేళల్లో వంగూరు మండలం కేంద్రం మీదుగా నడిపించారు. కొన్ని నెలలుగా నడవకపోవడం వల్ల విద్యార్థులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం బస్సును పునరద్ధరించకపోతే మంగళవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అన్ని సంఘాలను కలుపుకొని కల్వకుర్తి బస్ డిపోను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. జూన్ 12న పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రంలో ఉన్న కళాశాలకు, పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో కాలినడకన రావాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వంగూరు మండలానికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడం శోచనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# మక్తల్‌కు మహర్దశ..!

**( మొదటి పేజీ తరువాయి భాగం..)**
కొత్తకోట దయాకర్ రెడ్డి బాధ్యతలు నిర్వహించినప్పటికి ఎవరికీ కూడా మంత్రివర్గంలో స్థానం దక్కకపోవడం ప్రస్తుత మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి మంత్రివర్గంలో చోటు దక్కనున్నందంటూ వస్తున్న ఊహాగానాలకు మూడు మండలాల ప్రజలు సంతోషం పట్టలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించి వెనకబడ్డ మఖ్తల్ నియోజకవర్గం అందించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అమరచింత నియోజకవర్గంలో చేనేత కార్మికులు బీడీ కార్మికులు పెద్ద మొత్తంలో ఆయా పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో వాకిటి శ్రీహరి మంత్రివర్గంలో చోటు దక్కినపక్షంలో ప్రధానంగా చేనేత బీడీ పరిశ్రమలో ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు అంతేకాకుండా గతంలో చాలామంది రాజకీయ నాయకులు అమరచింత నియోజవర్గంలో నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తానంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలును ఏమాత్రం నెరవేర్చకపోవడంతో ప్రజలు అప్పట్లో తీవ్ర విమర్శలు గుప్పించారు ఇప్పటికైనా మఖ్తల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన వాకిటి శ్రీహరి కి మంత్రి వర్గంలో చోటు కల్పించి నియోజకవర్గ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి సహాయ సహకారాలు అందించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు ఏప్రిల్ లో జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మఖ్తల్ నియోజకవర్గ గడ్డపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ ముదిరాజ్ వర్గానికి చెందిన వాకిటి శ్రీహరిని మంత్రిగా మీరు చూడగలుగుతారని ఇచ్చిన హామీ నెరవేర్చిన నేపథ్యంలో ఆయా మండలాల ప్రజలు తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సెంచరీ దాటిన ఎల్‌ఓసిలు..

**( మొదటి పేజీ తరువాయి భాగం..)**
తమకు నేనున్నానంటూ భరోసా కల్పించి ఆసుపత్రి వర్గాలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ తానే స్వయంగా వచ్చి పర్యవేక్షించి లక్షల విలువచేసే ఎల్‌ఓసి లను మాకు అందజేస్తూ మా ప్రాణాలకు తన ప్రాణాలను అడ్డువేసి కాపాడుతున్నడని ఇలాంటి సేవాభావం గల రాజకీయ నాయకుడు మన వనపర్తి ఎమ్మెల్యేగా రావడం మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని ఎల్‌ఓసి అందుకున్న లబ్దిదారులు వనపర్తి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేవలం ప్రజాసేవకై మాత్రమే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎల్లవేళలా ప్రజాసేవలోనే ఉంటానని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తనను అశ్రయించవచ్చునని ఆయన నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించారు.

## చెంచు మహిళకు ప్రభుత్వం న్యాయం చేయాలి
**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు**



మాట్లాడుతున్న బీఎస్పీ పార్టీ నాయకులు

**ఇటిక్యాల,జూన్ 23 ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ పాలనలాగే కాంగ్రెస్ పాలన కూడా ట్విట్టర్ పరిపాలనను తలపిస్తుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకెపోగు రాంబాబు జిల్లా ఉపాధ్యక్షుడు జి. మణికుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న వరుస ఘటనలను రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని విమర్శించారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా 10 సంవత్సరాలుగా కేవలం ట్విట్టర్‌లోనే పరిపాలన చేసిందని నేడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్విట్టర్‌లోనే పరిపాలన చేస్తున్నారని కానీ రాష్ట్రంలో జరుగుతున్న వరుస హత్యలు, అత్యాచారాల ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాట్నపల్లి ఘటన జరిగి రోజులు గడుస్తున్న బాధిత కుటుంబాన్ని ముఖ్యమంత్రి ఎందుకు పరామర్శించడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి తండాలో చెంచు మహిళపై దాష్టీకం జరిగినా ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి కేవలం రూ. 20లక్షలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు. రాష్ట్రంలో హోంమంత్రి లేకపోవడంతోనే వరుస ఘటనలు జరుగుతున్నాయని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కొల్లాపూర్ బాధితురాలికి రూ. 75 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూదాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌నాయక్, గద్వాల నియోజకవర్గ ఇంఛార్జి బండారి రాజు, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవరన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు రాజు, నరేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతంతోనే బంగారు తెలంగాణ

- **జ్ఞానంతోనే అసమానతలు తొలగుతాయి**
- **వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవిందర్**
- **విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**
- **హాజరైన సివిల్స్ థర్డ్ ర్యాంకర్ అనన్యరెడ్డి**




పురస్కారాలు అందజేస్తున్న వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 23 ప్రభాతవార్త : ప్రభుత్వ బడుల బలోపేతంతోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవిందర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఐఐటి స్థాయి విద్యా నైపుణ్యాలను అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్‌లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పదో తరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కారాలు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అసమానతలు తొలగి బతుకులు బాగు పడాలంటే జ్ఞానమొక్కటే మార్గమని ఆయన అన్నారు.కూలినాలి చేసుకునే బడుగు, బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని వారికి నాణ్యమైన విద్యనందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. అంబేద్కర్ లాంటి మహనీయుల విగ్రహాలను స్థాపించుకుని మురిసిపోతే సరిపోదని అలాంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో నైతిక విలువలు దెబ్బతింటున్నాయని మానవ సంబంధాలు బెడిసికొట్టి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సెమి రెసిడెన్షియల్ విధానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం వందేమాతరం ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టిని సారించారని రెసిడెన్షియల్ పాఠశాలలను కొనసాగిస్తూనే సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసే విషయాన్ని ఆలోచిస్తుందని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలను రద్దుచేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని ప్రభుత్వ బడుల బలోపేతం కోసమే ప్రభుత్వం ఆలోచిస్తుందని ప్రకాశ్‌రెడ్డి అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం అభినందనీయం అన్నారు. ఐఎఎస్ ఆల్ ఇండియా మూడో ర్యాంక్ సాధించిన అనన్యరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రణాళికా బద్ధంగా చదువు ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులు గర్వపడేలా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వ్యాపార వేత్త బచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు డా.జగన్ మాట్లాడుతూ వందేమాతరం ఫౌండేషన్ 2005 నుంచి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నది అన్నారు. ప్రత్యేక విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందించడం ద్వారా వారిలో స్ఫూర్తి నింపేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు.

**విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు...**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు వందేమాతరం ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలను ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్స్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అందించారు. జిల్లాలోని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో నిలిచిన విద్యార్థులను ఎంపిక చేసి ప్రతిభా పురస్కారాలను అందించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాల నుండి 58 మంది విద్యార్థులు, 42 పాఠశాలలకు ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వందేమాతరం ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించేందు కోసం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త దుర్గారెడ్డి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు నారాయణగౌడ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ, కురుమూర్తి, అన్నపూర్ణ గార్డెన్స్ అధినే రమణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్‌లో ఆల్ ఇండియార్యాంక్ సాధించిన అనన్యరెడ్డిని వందేమాతరం ఫౌండేషన్ ఘనంగా సన్మానించింది. సమన్వయకర్తగా రవీందర్‌రెడ్డి వ్యాఖ్యాతగా తెలుగు భాషోపాధ్యాయులు గుముడాల చక్రవర్తిగౌడ్ వ్యవహరించారు.



దోనూరు అనన్యరెడ్డిని సన్మానిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

# ఐక్యత కోసమే ఫెడరేషన్ కార్మిక బాట

- **ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో మరింత బలోపేతం**




మాట్లాడుతున్న ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం

వనపర్తి ప్రతినిధి జూన్ 23 ప్రభాతవార్త : ఐఎన్‌టియుసి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మురహరి బుద్దారం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందిహిల్స్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి అధ్యక్షనత వనపర్తి జిల్లా వివిధ రంగాల కార్మిక సంఘాల అధ్యక్షులతో, నాయకులతో జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మురహరి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా వనపర్తి జిల్లాలో అతిపెద్ద సమస్య ఆటోనగర్ సమస్య పెద్ద ఎత్తున ఉందని అదేవిధంగా హైదరాబాద్ స్థాయి కంటే ఎక్కువ మొత్తంలో కిరాయిలు వ్యాపార సముదాయముల అడ్వాన్స్ లు ఉన్నాయని కావున మెకానిక్ కార్మికుల కోసం గతంలో ఇచ్చిన ఆటోనగర్ స్థలాన్ని మరోసారి మాకు అందజేసేలా ప్రయత్నం చేయాలని మెకానిక్ రంగ కార్మికులు కోరారు.

**పాలిభాగస్వామ్యం వహిద్దాం..**
అదేవిధంగా అన్ని రంగాల కార్మికులం అందరం కలిసి బలోపేతమైతే సమస్యల పరిష్కారానికి తేలిక అవుతుందని ఇతర ఈ కార్మిక రంగానికి చెందిన వ్యక్తికి సమస్య ఏర్పడిన మిగతా కార్మిక సంఘాలు కూడా తమ వంతు సాయం అందించినట్లయితే ఓ బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసే అవకాశం ఉందని కావున మనమందరం కూడా పాలీ భాగస్వామ్యం వహించి సంఘటితమైతే స్థానిక అధికారులు సైతం స్పందిస్తారని సమస్య పరిష్కారానికి సమిష్టిగా పోరాటం చేసిన వారిగా అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శరణ్య రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి నర్మద రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గిరిజ, జిల్లా ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మేరావత్ లక్ష్మన్ నాయక్, డిసిసి ప్రదాన కార్యదర్శి అయూబ్‌ఖాన్, ఒగ్గు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుకొని వదిలేసారా..?

**జడ్చర్ల మినీ ట్యాంక్ బండ్‌లో నల్లమట్టి తరలింపు**




మట్టిని తరలిస్తున్న దృశ్యం

జడ్చర్ల, జూన్ 23 ప్రభాతవార్త : జడ్చర్ల నియోజకవర్గం కేంద్రంలోని మిని ట్యాంక్‌బండ్ (నల్లకుంట)లో ఆదివారం టిప్పర్ల ద్వారా నల్లమట్టిని తరలించడంతో స్థానికులు గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న విఆర్ఎ నాగరాజు నల్లకుంట వద్దకు చేరుకుని మట్టిని తరలిస్తున్నట్లు గుర్తించి పంచనామా నిర్వహించి వాహనాలను తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. అయితే నల్లమట్టిని బోయలకుంటలోని ఇటుకల బట్టికి తరలిస్తున్నట్లు సమాచారం. ఇదే విషయమై డిటి రాజీవ్‌రెడ్డిని వివరణ తనకు సమాచారం లేదని తహసిల్దార్‌తో విషయం తెలుసుకుని చెబుతామన్నారు. ఇరిగేషన్ అధికారి ఏఈఈని వివరణ కోరగా అక్కడ నల్లమట్టిని తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. సోమవారం ఉదయం వెళ్లి నల్లకుంటను పరిశీలిస్తామని వివరణ ఇచ్చారు. విఆర్ఎ తహసిల్దార్ కార్యాలయంలో ఉంచిన వాహనాలను తిరిగి వాహన యజమానులు తీసుకుని వెళ్లడం గమనార్హం. చెరువు పూడికతీతకు అనుమతి ఉన్నట్లు తహసిల్దార్ తెలిపారని విఆర్ఎ వివరణ ఇచ్చారు.

# నాగర్‌కర్నూల్ ఎస్పీని సస్పెండ్ చేయాలి

- **ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివమాదిగ**



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొల్లాపూర్,జూన్ 23 ప్రభాతవార్త : ఆదివాసి మహిళ ఈశ్వరమ్మపై గత 10 రోజుల క్రితం నుండి కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో జరిగిన దాడి, అదే కుటుంబానికి చెందిన నాగయ్య అనే వ్యక్తిని హత్య చేసిన నేటివరకు ఆ విషయం మీద కనీస అవగాహన గాని, సమాచారం ఉన్నా స్పందించకుండా ఉండి నిందితులకు వత్తాసుగా ఉన్న జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలని జాతీయ ఎమ్మార్పీఎస్ సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం ఒక ప్రకటనలో కోళ్ల శివమాదిగ మాట్లాడుతూ హత్య జరిగి పది రోజులు గడుస్తున్నా కుటుంబ సభ్యులు అది హత్య అని చెప్పినా కూడా జిల్లా ఎస్పీనేటివరకు హత్యానేరం కింద కేసు నమోదు చేయకుండా కాలయాపన చేశారని, అలాగే బాధిత మహిళ మీద అత్యాచారం జరిగితే, కేసునమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించారని ప్రధాని నిందితులను అరెస్టు చేయకపోవడంతో మళ్లీ బాధితులను చంపుతామని బెదిరింపులకు గురి చేస్తున్నా పట్టించుకోకపోవడం దీంతో బాధితులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. దీనికంతటికి కారణం పోలీసులేనని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకుని జిల్లా ఎస్పీని తక్షణమే బాధ్యతల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మొలచింతలపల్లి గ్రామంలో ఆదివాసులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు అన్యాక్రాంతమైన రెవెన్యూ అధికారులు పట్టించుకోకోవడం దుర్మార్గమైన విషయం. అదే సందర్భంగా ఆదివాసులకు ఇచ్చిన భూములు తక్కువ ధరకు కొన్ని పట్టా మార్పిడి చేసుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తక్షణమే ఆదివాసుల భూములను వారికే చెందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగి పది రోజులు గడిచిపోయిన బాధితులకు చట్ట ప్రకారం ఎక్స్‌గ్రేషియా అందించాల్సిన స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమైన విషయం. ఈ విషయంపై స్థానిక తహసిల్దార్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతం నుండి చెంచుల మీద జరుగుతున్న అఘాయిత్యాలు, భూముల అక్రమ బదలాయింపుల మీద ప్రభుత్వం సిబిసిఐడి విచారణ జరిపించి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి, ఎంఎస్‌పి జిల్లా నాయకులు మంద నరసింహ, జిల్లా కో కన్వీనర్ బచ్చుల కూర లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను, కురుమయ్య, వెంకట్ పాల్గొన్నారు.


# నిమ్స్‌కు చెంచు మహిళ ఈశ్వరమ్మ తరలింపు

**ఫిట్స్ రావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు..**
నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 23 ప్రభాతవార్త: మానవ మృగాల దాష్టీకానికి బలైన చెంచు మహిళా ఈశ్మరమ్మను మెరుగైన వైద్యం కోసం ఆదివారం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఘు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం ఉదయం ఈశ్వరమ్మకు ఫిట్స్ రావడంతో 108 సహయంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకర్గం మొలచింతలపల్లిలో వారం రోజుల క్రితం మానవ మృగాల చేతిలో దారుణంగా గాయపడిన చెంచు ఈశ్వరమ్మ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం విధితమే. ఈ ఘటనపై ఇప్పటికే పలు పర్యాయాలు ప్రతిపక్ష పార్టీల నాయకులు మెరుగైన వైద్యం కోసం ఈశ్వరమ్మను హైదరాబాద్‌కు తరలించాలని చెప్పిన వైద్యులు పెడచెవిన పెట్టడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు. తీరా ఆదివారం సాయంత్రం ఆమెకు పిట్స్ రావడంతో తప్పని పరిస్థితుల్లో ఆమెను హైదరాబాద్‌కుత రలించారు. శనివారం ఈశ్వరమ్మను దవాఖానలో మంత్రులు, మాజీ మంత్రులు, ఎంపీలతోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఆర్‌ఐ రహస్య విధులు...?!

- **రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**
- **కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే**

బాలానగర్,జూన్ 23 ప్రభాతవార్త : బాలానగర్ తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డి కార్యాలయ తలుపులు మూసి రహస్యంగా లోపల విధులు నిర్వహిస్తున్నట్లు విషయం తెలుసుకుని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే ఒక్కడే తన గన్‌మెన్‌లతో కలిసి ఆకస్మికంగా తహసిల్దార్ కార్యాలయ తలుపులు తెరవడంతో ఆర్ఐ వెంకట్‌రెడ్డితో పాటు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి గీరప్ప కార్యాలయంలో ఉండడాన్ని ఎమ్మెల్యే గుర్తించి సీరియస్ అయ్యారు. ఆదివారం రోజు అది కార్యాలయం తలుపులు మూసి రహస్యంగా విధులు నిర్వహించాల్సిన అవసరం ఏముందని ఫైర్ అయ్యారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్నట్లు ఆర్ఐ చెప్పడంతో వెంటనే జాయింట్ కలెక్టర్‌కు కాల్ చేయమని ఎమ్మెల్యే తెలిపారు. జాయింట్ కలెక్టర్‌కు కాల్ చేసి చెప్పడంతో ధరణి సమస్యలపై విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటనే ఎమ్మెల్యే కలెక్టర్‌కు కాల్‌చేసి ఇదే విషయాన్ని ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. గతంలో ఆర్ఐ అక్రమాలకు పాల్పడ్డారని విచారణ చేసి చర్యలు తీసు కోవాలని ఫోన్ ద్వారా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పూర్తి విచా రణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎమ్మెల్యేకు తెలిపారు. బాలానగర్ ఆర్ఐపై గతంలోనూ అవినీతి అక్రమా లకు సంబంధించి ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది. తాను రిపోర్టు ఇవ్వాలంటే తప్పనిసరిగా చేయి తడపాల్సిందే. ఇదే విషయాన్ని చాలామంది బాధితులు మొరపెట్టుకున్నప్పటికి ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆర్ఐ రహస్య విధులపై స్వయంగా ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు చేసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఉమ్మడి జిల్లాలోనే వ్యవహారం కొంత హల్‌చల్ చేసింది. ఇదే విషయమై బాలానగర్ తహసిల్దార్ శ్రీని వాస్‌రెడ్డిని వివరణ కోరగా ధరణిలో పెండింగ్ దరఖాస్తులను ఈనెల 30లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని, ఆదివారం కూడా విధులు నిర్వహించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని వివరణ ఇచ్చారు.



కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి